# సణుగుడు

## * కలెక్టర్ గారూ, ఏమిటీ ప్రచార ఆర్భాటం?

నెల్లూరు కలెక్టర్ అనంతరాము గారు ఇటీవల పది రోజుల పాటు నెదర్లాండ్స్ పర్యటనకు వెళ్లి వచ్చారు. ఆ దేశంలో నీటి సరఫరా నిర్వహణపై జరిగిన ఒక అంతర్జాతీయ స్థాయి సదస్సులో పాల్గొన్నారాయన. నెల్లూరు జిల్లాలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పైలట్ ప్రాజెక్ట్ క్రింద మంచి నీటి సరఫరా మెరుగుదలకు విస్తృత స్థాయిలో పనులు అమలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ నిర్వహణాధికారి జిల్లా కలెక్టర్. ఇటు వంటి అంతర్జాతీయ సదస్సులో ఆయా రంగాలలో వచ్చే నూతన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానాల పట్ల అవగాహన పంచుకోవడానికి, అనుభవాలు పెంచు కోవడానికి ఎంతగానో ఉపకరిస్తాయి. ఆ ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆయన్ను ఈ సదస్సుకు పంపింది.

తన పర్యటన తనకెంతో ఉపయో గపడిందని, ఈ రంగంలో పలు ఇతర దేశాలు అనుసరిస్తున్న పద్ధతులు అవగా హన చేసుకోవడానికి ఉపకరించిందని, అక్కడ తాను తెలుసుకున్న కొత్త విష యాలను నెల్లూరులో అమలు జరుగు తున్న పథకం ఆచరణలో ప్రవేశ పెట్టడా నికి ప్రయత్నిస్తానని చెప్పారు కలెక్టర్ గారు.

ఇంత వరకు బాగానే వుంది; కాని ఆయన సదస్సు నుంచి తిరిగి వచ్చిన తర్వాత నెల్లూరులో జరుగుతున్న ప్రచార హంగామా మాత్రం ఎంత మాత్రం సమంజసంగా లేదు. కలెక్టర్ తిరిగి వచ్చిన రోజు దిన పత్రికలలో పేజీల కొద్ది స్వాగత ప్రకటనలు గుప్పించారు. వాటి విలువ లక్ష దాటినట్లుంది. ఖర్చు మొత్తం పంచాయతీల నెత్తిన రుద్దారు. సూళ్లూరుపేట, వెంకటగిరి, నాయుడు పేట, వింజమూరు, బుచ్చిరెడ్డిపాళెం, ఆత్మకూరు పంచాయతీలు; ఆత్మకూరు రీకో విద్యుత్ సంస్థ; నెల్లూరు, గూడూరు, కావలి ఆర్డీఓలు, పలువురు జిల్లా స్థాయి అధికారులు పోటీలు పడి మరీ కలెక్టర్ గారికి స్వాగతం చెప్పారు. మరోక ప్రక్క

**డోలేంద్ర**

సన్మానాలు, సత్కారాలు జరుగుతు న్నాయి. ఏమిటీ ప్రచార ఆడంబరం?

కలెక్టర్ గారు పాల్గొన్నది ఒక సాధారణ సదస్సులో మాత్రమే; ఆ పర్యటనకయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వం భరించింది; ఆయన్ను అంత దూరం పంపిన ఉద్దేశం - అక్కడ కొత్త విద్య నేర్చుకుని, ఇక్కడ ఉపయోగపెట్టడం; ఇందులో ఎటువంటి ప్రత్యేకతా లేదు. ఈ మాదిరి సదస్సులు ప్రపంచంలో ప్రతి రోజూ కొన్ని వందలు జరుగుతూనే వుంటాయి; కొన్ని వేల మంది వాటిలో పాలుపంచుకుంటూ వుంటారు. పిల్లలు బడికి వెళ్లి రావడం ఎంత సహజమో, అధికారులు సదస్సులలో పాల్గొని తిరిగి రావడం అంతే సహజం. వాటిలో ఏ విశేషం వుండదు. దానికి ఇంత విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించడం ఒక తప్పు అయితే, అందుకు పంచాయతీల పీక పనికి డబ్బు వసూలు చేయడం మరీ పెద్ద తప్పు. మన పంచాయతీలలో వీధి దీపాలు వెలిగించడానికి చాలినంత డబ్బు లేదు. అటువంటప్పుడు ఈ దండగమారి పనులకు పంచాయతీ సొమ్ము వాడడం ఎట్లా సమర్థనీయం. జిల్లా అధికారులు తమ జేబులో డబ్బుతో ప్రకటనలు ఇవ్వరు; తమ ఆఫీసులో పని వుండి వచ్చిన ఏ వ్యాపారి నెత్తినో రుద్ది, జనం జేబులకు చిల్లులు పెట్టి దండుకున్నారు. కలెక్టర్ పేరు చెప్పి అధికారులు డబ్బు దండకాలు మొదలు పెడితే, అందుకు కలెక్టర్ పరోక్ష సమ్మతి వుంటే - జిల్లాలో పరిపాలన ఏ దిశలో పయనిస్తుంది.

మితిమీరిన హిపోక్రసీకి ఉదాహ రణ ఇది. కలెక్టర్ మెహర్బానీ కోసే ఏ అధికారో ఈ తప్పుడు పద్ధతిలో నడిచిన ట్లున్నాడు. కలెక్టర్ గారు ఆ అధికారిని మందలించడం చాలా అవసరం. పంచా యతీ నిధులలో నుంచి ఈ ప్రకటన వ్యయం వాడకుండా ఆయన కఠిన ఉత్త ర్వులు జారీ చేయడం కూడా అవసరం.



వి.ఆర్. కాలేజి లెక్చరర్ డేగా రామచంద్రారెడ్డి కుమారుడు వివేకానందరెడ్డి, తాటుపల్లి, మూసుగుంట మోహన్‌రెడ్డి కుమార్తె శిల్ప వివాహం 25వ తేదీ నెల్లూరు టిటిడిలో జరిగింది.

అధికారులు రాజకీయాలకు, చవక బారు ప్రచార భ్రమలకు దూరంగా వుం టేనే గౌరవం. కలెక్టర్ కేవలం ఒక ప్రభుత్వ ఉద్యోగి మాత్రమే. తాము చేసే ప్రతి పనికి ప్రజల ఖజానా నుంచి జీతం తీసుకుంటారు కలెక్టర్లు. ప్రభుత్వ పరంగా జరిగే పనులు తమ స్వంత ఘనతగా ప్రచారం చేసుకోవడం ఆత్మవంచన అవు తుంది. నిజంగా ప్రజా సేవ సంకల్పం వుంటే, తమ మేధస్సు ఉపయోగించి కొత్త పథకాలు ఏవైనా చేపట్టవచ్చు. ప్రభుత్వం ద్వారా తనకు సంక్రమించిన అరుదైన అధికారాన్ని వాడి ప్రజల మేలు తలపెట్ట వచ్చు. గతంలో ఇక్కడ పనిచేసిన కలెక్టర్లు చాలా మంది ఆ కోణంలో ఎంతో గణనీయమైన సేవ చేసి జిల్లావాసుల మానసాలలో శాశ్వత ముద్ర వేసుకున్నారు. శంకరన్ జరిపించిన ఇళ్ల స్థలాల పంపకం, అర్జున్ రావు అమలు చేసిన సహకార సమిష్టి వ్యవసాయ క్షేత్రాల పథకం వంటి వాటిని నెల్లూరు జిల్లా ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు. శంకరన్ ఫోటోలు ఇప్పటికీ కొన్ని గ్రామాలలో కనిపిస్తూనే వున్నాయంటే ఆయన ఆ పేద ప్రజలకు చేసిన మేలు ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు. వీరందరినీ మించిన వాడు కొప్పోలు రాజు. ఆయన హయాంలో నడిచిన మద్యపాన నిషేధ ఉద్యమం, అక్షరాస్యత, పొదుపు లక్ష్మి కార్యక్రమం, బంజరు భూములకు నీటిపారుదల కల్పించే వాటర్ షెడ్ కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక, సామాజిక వ్యవస్థలోనే కీలకమైన మార్పులు తీసుకవచ్చాయి. ఒక అధికారిగా కాక ఒక సంఘ సంస్క ర్తగా పని చేశాడు కొప్పోలు రాజు. జన్నత్ హుస్సేన్, సుజాతారావు వంటి

తరువ 8వ పేజీలో

GOMATHY SCHOOL

Proves with flying colours in the first batch

Congratulations

to all our staff and students for success in achieving our goal

MERIT FOR ALL

Number of students appeared from school - 28

Number of Ist Classes obtained - 28

Gomathy School will go ahead with undaunted commitment and courage in

- Moulding students with principles and value education
- Encouraging overall development of a child
- Providing a good Balance of academics and other activities
- Provding the best foundation in Kindergarten and Primary level
- Aiming for a successful - yet stress free High School Education
- Emphasising Comceptual learning of subjects to give a strong base in the long run for fiture competitive exams

Gomathy School

Gomathy Nagar, Nellore. Ph: 319748 or 319749

Visit us at: www.gomathyschool.com or write to gomathyschool@vsnl.net

# స్మృత్యంజలి పితృదేవోభవ



సంఘ సేవకులు, ప్రజా సేవకులు

## స్వర్గీయ తిక్కవరపుబాబురెడ్డి గారు

నిర్యాణం 4మే 1992

**10వ వర్ధంతి 4.5.2002**

సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని

భగవంతుని ప్రార్థిస్తూ....

**డా॥ టి.సుబ్బరామరెడ్డి,** ఎం.పి.(రాజ్యసభ)

కుమారుడు

# గెంతులాపాడు - తన్నులు తిన్నాడు

ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు ఒక్కొక్కసారి తలతిక్కగా వుంటాయి. స్టార్ హోటళ్ళలోని డిస్కో క్లబ్బుల్లో వళ్లు తెలియకుండా తాగి అసభ్యంగా గంతులేయవచ్చు. సినిమాల్లో అర్ధనగ్న అంగాంగ ప్రదర్శనలతో సంస్కార హీనంగా గంతులేయవచ్చు గానీ, గ్రామాల్లో ఉత్సవాలు, ఊరేగింపులకు రికార్డు డ్యాన్సులు పెట్టకూడదు. ఉత్సవంలో తమకు కాలక్షేపమైన డ్యాన్సును ఆపాలని ప్రయత్నించిన ఒక సబ్ ఇన్స్పెక్టర్‌పై తిరగబడి మహిళలు దేహశుద్ధి చేశారు. ఈ విషయంలో కలగజేసుకొంటే తమకు సైతం ఇదే మర్యాద జరుగుతుందని భావించిన పోలీసులు దూరంగా పారిపోయారు. మర్రిపాడు మండలం రామానాయుడుపల్లి గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా చిలకలూరిపేట రికార్డు డ్యాన్సు బృందం డ్యాన్స్ ఏర్పాటు చేశారు. సమాచారం తెలుసుకొన్న మర్రిపాడు ఎస్ఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో సహా గ్రామానికి వచ్చి డ్యాన్సును ఆపేశారు. డ్యాన్సు చేస్తున్న ఇద్దరు పురుషులు, మహిళలను తన జీపులో ఎక్కించుకొని స్టేషన్‌కు తీసుకవస్తుండగా, గ్రామస్తులు కొందరు ట్రాక్టర్లను అడ్డం పెట్టి ఆపారు. ఈ దశలో 50 మంది మహిళలు రంగంలోకి దిగి ఎస్ఐతో వాదనకు దిగారు. గ్రామంలో వున్న బెల్టు బ్రాందీ షాపుల్లో విపరీతంగా తాగి మొగోళ్లు ఇల్లు, వళ్లు గుల్ల చేసుకొంటున్నారు. ఈ షాపులను మూయించే దమ్ము మీకు లేదు. ఉత్సవానికి మాత్రం డ్యాన్సు పెడితే చట్ట వ్యతిరేకమంటూ ఆపేస్తారా అని ప్రశ్నించే సరికి ఎస్ఐకు కోపం నశాలానికి అంటింది. ఆయన తిరిగి గట్టిగా మాట్లాడేసరికి మహిళలు కోపంతో ఊగిపోతూ జీపులో వున్న ఎస్ఐను క్రిందకు లాగి దేహశుద్ధి చేయడంతో చేసేదేమి లేక ఆయన వెనుతిరిగి వెళ్లిపోయారు. ఆ తర్వాత డ్యాన్స్ ప్రోగ్రాం యధావిధిగా కొనసాగింది. అయినా ఒక సందేహం - టీవిల్లోని వివిధ ఛానల్స్‌లో వస్తున్న జుగుప్సాకరమైన పాటలకన్నా రికార్డు డ్యాన్సుఎంతో నయం.

## రామానాయుడుపల్లెలో ఎస్ఐపై మహిళల ఆగ్రహం

## 5కోట్ల విలువచేసే విగ్రహాలు స్వాధీనం

చేజర్ల మండలం చిత్తలూరు గ్రామంలోని చెన్నకేశవులు స్వామి, వరదరాజులస్వామి దేవాలయాల్లో గత ఏడాది దోపిడీకిగురైన ఐదు కోట్లకుపైగా విలువ చేసే విగ్రహాలను హైదరాబాద్‌లోని సిబిసిఐడి అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ విగ్రహాల దొంగల కోసం హైదరాబాద్ నుంచి వచ్చిన సిబిసిఐడి పోలీసులు నెల్లూరు, బుచ్చిరెడ్డిపాళెంలో

కొరవ 10వ పేజీలో

విచారిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఐదు కోట్ల విలువ చేసే ఈ అపురూప విగ్రహాలను మన నెల్లూరు పోలీసు అతి తక్కువ విలువ కట్టి, దర్యాప్తును ఆపి వేశారు. జిల్లాలో కొందరు ఒక ముఠాగా ఏర్పడి మారుమూల ప్రాంతంలో వుండే దేవాలయాల్లోని పురాతన విగ్రహాలను గుట్టుచప్పుడు కాకుండా మాయం చేసేస్తున్నారు. ఆ తర్వాత వీటిని హైదరాబాద్, ఢిల్లీ, ముంబాయి, చెన్నైలలో వున్న స్మగ్లర్లకు అమ్మేస్తున్నారు. హైదరాబాద్‌లో స్మగ్లర్ల వద్ద చేతులు మారుతున్న చేజర్లలోని చెన్నకేశవస్వామి వరదరాజులస్వామి దేవతా విగ్రహాలు సిబిసిఐడి పోలీసులు చాకచక్యంగా స్వాధీనం చేసుకొన్నారు. అక్కడ వీరికి లభించిన సమాచారం మేరకు విచారణకు నెల్లూరు వచ్చారు. బుచ్చిరెడ్డిపాళెంలోని ఒక టెలిఫోన్ బూత్ నుంచి ఈ ముఠా సభ్యులు బయట ప్రాంతాలకు మాట్లాడే వారని తెలుసుకొన్న సిబిసిఐడి పోలీసులు, ఇక్కడి టెలిఫోన్ బూతులోని కంప్యూటర్ నుంచి కొన్ని నెంబర్లు స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నారు. పురాతన విగ్రహాలకు విదేశాల్లో మంచి డిమాండ్ వుండడంతో ఇటువంటి దోపిడీలు జిల్లాలో నిత్యకృత్యమయ్యాయి. మొత్తానికి ఈ దేవుళ్ల మహిమ వల్ల ఎలాగోలా దేశం సరిహద్దులు దాటిపోలేదు. అయినా ఇంత విలువైన విగ్రహాలకు తక్కువ విలువకట్ట

# కండలేరుకు `సాయి' సాయం

ఇప్పటికే అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో వివిధ మంచినీటి పథకాల పనులు చేపట్టను వందలాది కోట్ల రూపాయల నిధులిచ్చిన పుట్టపర్తి సాయిబాబా, నెల్లూరుకు 200కోట్ల రూపాయల సాయం అందించేందుకు అంగీకరించారు. ఈ విషయాన్ని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సైతం ధృవీకరించారు. సత్యసాయిబాబా ఇచ్చే 200కోట్ల రూపాయలతో తెలుగుగంగ ప్రాజెక్ట్ నుంచి మద్రాసుకు మంచి నీరు వెళ్లే కండలేరు - పూండి కాలువ పనులను పూర్తి స్థాయిలో చేపడతారు. సత్యసాయిబాబా నిధులిస్తున్నందు వల్ల ఈ కాలువకు సాయి - గంగ కాల్వగా పేరు మార్చను రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఒప్పుకొంది. ఇక పనులు ప్రారంభమే తరువాయి. ఈ పని అట్టహాసంగా అతి త్వరలో ప్రారంభం కాబోతుంది. సాయిబాబా చాలా రోజుల తర్వాత ఈ పథకం ప్రారంభోత్సవానికి నెల్లూరు రాబోతున్నారు. సత్య సాయిబాబా ఇచ్చే నిధులతో ఈ కాల్వ రిపేర్లు పూర్తి చేస్తే జిల్లాలో 2.50లక్షల ఎకరాలు, చిత్తూరులో మరో 50వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించే వీలవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కెపికెనాల్ పనులకు 25కోట్లు, సోమశిల ప్రాజెక్ట్ పనులకు 22కోట్లు విడుదల చేసింది. రానున్న రెండేళ్లలో సోమశిల ప్రాజెక్ట్ సామర్ధ్యాన్ని 50టిఎంసిలకు పెంచడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇప్పటికే చాలా సార్లు చెప్పారు. వీరి సలహా, వత్తిడి మేరకు సాయిబాబా కెపి కెనాల్ పనులకు ఉదారంగా 200కోట్ల రూపాయల నిధులిస్తున్నా, తమిళనాడు, ఆంధ్ర రాష్ట్ర ప్రజల మదిలో మాత్రం అపర భగీరధునిగా నిలిచి పోతారు. ఈ పథకం నిధులు దుర్వినియోగం కాకుండా పనులు చేపడితే అందరూ సంతోషిస్తారు.

## జిల్లావార్తలు

### యశోధర ఉచిత వైద్య శిబిరం

నెల్లూరులో గైనకాలజిస్టు డాక్టర్ యశోధర తాను స్థాపించిన మాతృ సంస్థ నిర్వహణలో ఇందుకూరుపేట పంచాయతీ ఆఫీసు ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డిసిసి అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని యశోధర చేస్తున్న సేవలను ప్రశంసించారు. శిబిరంలో డాక్టర్లు రోశయ్య, ప్రభాకర్‌పాత్రో, రామారావు, శర్వాణి, మోహన్‌రావు సోమశేఖర్‌రెడ్డి ఉస్మాన్‌షరీఫ్ పాల్గొన్నారు. దాదాపు 800 మందిని పరీక్షించి, ఉచితంగా మందులు పంచిపెట్టారు. ఇందుకూరుపేట మండల కాంగ్రెస్ నాయకుడు గునుపాటి సురేష్‌రెడ్డి శిబిర నిర్వహణ భారాన్ని మోశారు.


ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో స్టేట్ 18వ ర్యాంకును సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలచిన మా ఆణిముత్యం మరియు బాలికల విభాగంలో అత్యధిక మార్కులు సాధించిన మా విద్యార్థిని,



MARKS 557
M. Vamsi Teja
0384726



MARKS 544
R. Chandana
0384894

ఉత్తీర్ణులైన మా విద్యార్థినీ, విద్యార్థులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు, మా అధ్యాపకులకు అభినందనలు.

* 6వతరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియం అడ్మిషన్లు జరుగుచున్నవి
* LKG నుండి10వ తరగతి వరకు హాస్టల్ వసతి కలదు
* బస్సు, వ్యాను సౌకర్యం కలదు.

VEDA VYASA
ENGLISH AND TELUGU MEDIUM HIGH SCHOOL
(RECOGNISED BY THE GOVT. OF A.P.)
Aravinda Nagar, Nellore. Ph: 328760, 341818

# శ్రీ నేతాజీ MSR పైలట్ హైస్కూల్

(ఇంగ్లీష్ & తెలుగు మీడియం)


విజయమహల్ ఎదురుగా, నెల్లూరు - 2. ఫోన్స్: 329470, 328824

ప్రగతికి సోపానం
ప్రతిభకు తార్కాణం

**చైతన్యవంతం ఈ ఫలితాలు మా విద్యార్థుల ప్రగతికి చెరగని సాక్ష్యాలు**

| ఫస్ట్ క్లాస్ | సెకండ్ క్లాస్ | థర్డ్ క్లాస్ | పరీక్షకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు |
|---|---|---|---|
| 132 | 30 | 7 | 175 |

**2001-2002 సం॥ S.S.C.లో 500పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 16మంది. వీరితోపాటు మొత్తం ఫస్ట్ క్లాసులో ఉత్తీర్ణులైన వారు**



| Name | H.T. | Total Marks |
|---|---|---|
| V. Chaitanya Kumar | H.T.0385056 | 522 |
| T. Krishna Sumanth | H.T.0384943 | 521 |
| B. Sandya | H.T.0384740 | 521 |
| M. Sai Prasad Reddy | H.T.0384964 | 520 |
| K. Ramya | H.T.0384820 | 514 |
| M. Vamsi Krishna | H.T.0384844 | 513 |
| K. Venkata Ramana | H.T.0384593 | 512 |
| M. Manu | H.T.0384970 | 511 |
| Sk. Mohamad Rafi | H.T.0384632 | 510 |
| O. Sujith | H.T.0385078 | 508 |
| M.V.S. Chaitanya | H.T.1033582 | 507 |
| T. Jothsna | H.T.0384565 | 506 |
| V. Srutha Keerthi | H.T.0384790 | 506 |
| D. Prasanna | H.T.0384594 | 505 |
| P. Lathish | H.T.0385066 | 505 |
| K. Karthik | H.T.0384562 | 500 |
| M.D. Vahid | H.T.0384533 | 499 |
| M. Haritha | H.T.0384812 | 496 |
| M. Madhusudhan | H.T.0384983 | 495 |
| O. Ashok | H.T.0384839 | 494 |
| L. Pavan Kumar | H.T.0384949 | 494 |
| A. Mahesh | H.T.0384953 | 492 |
| G. Sahithi | H.T.0385113 | 490 |
| O. Anusha | H.T.0384563 | 490 |
| N. Siva Dinesh | H.T.0384950 | 489 |
| S.V.S. Sujith | H.T.0383616 | 487 |
| P. Sunitha | H.T.0384642 | 487 |
| A. Pravallika | H.T.0384534 | 484 |
| B. Penchala Prasad | H.T.0384658 | 483 |
| G. Archana | H.T.0384810 | 482 |
| P. Chandra Mouli | H.T.0384952 | 481 |
| Ch. Mallikharjuna | H.T.0384986 | 481 |
| U. Narendra | H.T.1033894 | 478 |
| P. Bharath Arun | H.T.0385107 | 476 |
| K. Chandrahas | H.T.0384854 | 476 |
| M. Sathish Kumar | H.T.0384712 | 474 |
| E. Divya | H.T.0384586 | 473 |
| B. Sridharani | H.T.0384599 | 471 |
| P.V. Madhusudhan | H.T.0384874 | 469 |
| M. Penchalaiah | H.T.0384449 | 469 |
| K. Rahul | H.T.0384766 | 469 |
| G. Srinivasula Reddy | H.T.0384951 | 467 |
| N. Sudheer Kumar | H.T.0384753 | 467 |
| M. Swarnalatha | H.T.0384975 | 466 |
| K. Rajyalakshmi | H.T.0385112 | 466 |
| P. Suresh Kumar | H.T.0384774 | 465 |
| R. Rajasekhar | H.T.0384737 | 464 |
| G. Sujitha | H.T.0384637 | 459 |
| M. Narasimha Reddy | H.T.0384833 | 458 |
| V. Naveen | H.T.0384641 | 457 |
| Ch. Manappa | H.T.0384924 | 456 |
| M. Penchala Karthik | H.T.0384464 | 456 |
| A. Geervani | H.T.0384556 | 455 |
| R. Pavani | H.T.0384705 | 455 |
| M. Kiran | H.T.0384426 | 453 |
| C. Vivek | H.T.0384646 | 446 |
| A. Suresh | H.T.0384795 | 445 |
| G. Ram Mohan | H.T.0384987 | 438 |
| G. Sandya | H.T.0384796 | 436 |
| S. Durga Devi | H.T.0384267 | 435 |
| G. Kishore | H.T.0385043 | 434 |
| C. Sravan Kumar | H.T.0384907 | 431 |
| O. Lavanya | H.T.0384636 | 429 |
| I. Bhuvankanth | H.T.0385086 | 429 |
| S.A. Fazil | H.T.0384764 | 428 |
| G. Venkata Reddy | H.T.0385025 | 427 |
| A. Vinod Kumar | H.T.0384856 | 426 |
| C. Rajesh Reddy | H.T.0384427 | 421 |
| N. Prasanthi | H.T.0384543 | 420 |
| P. Amjathkhan | H.T.1033574 | 420 |
| M. Lakshmi | H.T.0384507 | 418 |
| M. Balarama krishna | H.T.0384713 | 416 |
| K. Pavan Kumar | H.T.0385039 | 414 |
| R. Sathish Kumar Reddy | H.T.1033715 | 414 |
| P. Mahendra | H.T.0384923 | 413 |
| Ch. Praveen Kumar | H.T.1033519 | 413 |
| S.Chaithanya | H.T.0384527 | 412 |
| M. Venkata Prasad | H.T.0384936 | 411 |
| R. Benarjee | H.T.0384984 | 411 |
| C. Thanuja Raju | H.T.0384473 | 409 |
| M. Vamsi Krishna | H.T.0384496 | 409 |
| N. Naveen | H.T.0384750 | 408 |
| K. Mamatha | H.T.0384524 | 406 |
| B. Obulaiah | H.T.0385011 | 406 |
| S. Lakshmi Narayana | H.T.0384415 | 404 |
| D. Praveena | H.T.0384780 | 402 |
| T. Archana | H.T.0385051 | 402 |
| Ch. Harsha Vardhan | H.T.0384921 | 401 |
| K. Vijaya lakshmi | H.T.0384985 | 401 |
| V. Kala Sravanthi | H.T.0385041 | 400 |
| P. Dileep Kumar | H.T.0384418 | 400 |
| P. Sai Lakshmi | H.T.0384729 | 400 |
| U. Umamaheswara Rao | H.T.0385028 | 400 |

మా సంస్థ నుండి 2001 2002 సం॥ 10వ తరగతిలో ఈ అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి **శ్రీ నేతాజీ (MSR) పైలట్ స్కూలువారి హృదయ పూర్వక శుభాకాంక్షలు**

**ITRRODDD సంస్థ ద్వారా 2000 సం॥లో నెల్లూరు జిల్లాలో BEST SCHOOL అవార్డు పొందిన సంస్థ**

L.K.G. నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు & తెలుగు మీడియంలలో...

అడ్మిషన్లు జరుగుచున్నవి

ప్రముఖ పోటీ పరీక్ష అయిన IITకి 8వ తరగతి నుండే అవగాహన తరగతులతోపాటు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును

బాలబాలికలకు హాస్టలు వసతి కలదు

డేస్కాలర్స్‌కు బస్సు, వ్యాను సౌకర్యము కలదు.

